- రైతు రుణమాఫీని అడ్డుకున్నది కాంగ్రెస్
- ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి, పూర్తి హక్కులు కల్పిస్తాం
- తండాల్లో రూ.56వేల కోట్లతో సీసీ రోడ్లు నిర్మించాం
- నియోజకవర్గంలో మంజీరా నదిలో 14 చెక్కు డ్యాంలు నిర్మాంచిన ఘనత కేసీఆర్‌దే
- ఆడబిడ్డగా ఆశీర్వాదించడి.. నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


గంగారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


గంగారంలో బ్యాండ్ బాజాలతో స్వాగతం... పలుకుతున్న గ్రామస్తులు

# ఇంటింటికీ ధీమా..

# కేసీఆర్ బీమా

**పేదలకు భూములు పంచే ప్రభుత్వం మాది.. గుంజుకునే ప్రభుత్వం కాంగ్రెస్‌ది**

**కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు**

చిలిపిచెడ్, నవంబర్ 13: తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తూ పరిపాలన సాగిస్తున్నాడని, బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటింటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి,బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చిలిపిచెడ్ మండలంలోని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి జగ్గంపేట గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం చిలిపిచెడ్ మండలంలోని జగ్గంపేట, గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్, శీలాంపల్లి, గిరిజన తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంగారం, అజ్జమర్రి, గిరిజన తండాలు, ఫైజాబాద్ తదితర గ్రామాల్లో వారికి ప్రజలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. బ్యాండ్ బాజా, డప్పుచప్పుళ్లతో ఆటపాటలు,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నినాదాలు,ర్యాలీల మధ్య ఎమ్మెల్యే, అభ్యర్థి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మీ ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే ఎమ్మెల్యే అన్న మదన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే అసైన్డ్ భూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఇంటింటికీ తాగు నీరు అందిస్తున్నామన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు.


జగ్గంపేటలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి మాటలను ఓపికతో వింటున్న మహిళలు

### కేసీఆర్ నాయకత్వమే తెలంగాణలో అభివృద్ధి

బీఆర్ఎస్ నిరుపేదలకు భూములు పంచి పెట్టె ప్రభుత్వం, గుంజుకునే ప్రభుత్వం కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి పూర్తి హక్కులు కల్పింస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ణాటకలా కరెంట్ గోస పడాల్సిందేనని, ప్రజలారా మీ ఓటు రైతుబంధుకు వేస్తారో లేదా రాబంధులకు వేస్తారో ఆలోచింయాలన్నారు. చిలిపిచెడ్ మండలంలో ఎన్నిక ప్రచారంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలు నమ్మొదని, కేసీఆర్ నాయకత్వంతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమన్నారు.52 కిలో మీటర్లు ప్రవహించే మంజీరా నదిలో 14 చెక్‌డ్యాంలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. చిలిపిచెడ్ మండలంలో మంజీరా నదిలో అజ్జమర్రి,ఫైజాబాద్, చండూ ర్, చిట్కుల్ గ్రామ శివారులో చెక్‌డ్యాంలు నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మన్ రాంచెంద్రారెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీదుర్గారెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు మీన్నాప్రసన్నరెడ్డి,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్,జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు సయ్యి ద్ హుస్సేన్, మండల కో ఆప్షన్ సభ్యుడు షఫీయొద్దీన్, ఆయా గ్రామాల సర్పంచులు మాంత ప్ప, మమతా బాబు, పరశురాంరెడ్డి, ఇస్తారి, నర్సింహారెడ్డి, కవితా ముకుందరెడ్డి, గోపాల్‌రెడ్డి, యాదగరి, శంకర్‌నాయక్, ఎంపీటీసీలు మల్లయ్య, మల్లమ్మ సంగాగౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, మాణ్యికరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జయరాంరెడ్డి, అనంతరామాగౌడ్,రాజేందర్‌రెడ్డి, యాదాగౌడ్, వీరాస్వామి, మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు.


కొల్చారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

# సీఎం కేసీఆర్ పాలనలోనే బంగారు తెలంగాణ

- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి
- మాట తప్పని నాయకుడు సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- రెండో విడత ప్రచారంలో జన నీరాజనం
- బోనాలు.. పూల వర్షంతో ఘన స్వాగతం


కిష్టాపూర్‌లో బోనాలతో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు


కిష్టాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


కిష్టాపూర్‌లో ఆడుతున్న మహిళలు

కొల్చారం, నవంబర్ 13: కొల్చారం మండలంలో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సోమవారం రెండో విడత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన ప్రజలు, మహిళలు డప్పుచప్పుళ్లు, బతుకమ్మలు, బోనాలతో జన నీరాజనం పలికారు. కొల్చారం మండలం రాంపూర్‌లోని పెద్దమ్మ దేవాలయంలో పూజలు చేశారు. కిష్టాపూర్‌లో సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో బోనాలతో ఎదురెల్లి పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణ కోసం పక్కా ప్రణాళికలతో అభివృద్ధి- సంక్షేమ పథకాలు చేపడ్తున్నారన్నారు. ఒకప్పుడు ఏటి కాల్వ కింద నీళ్లు కావాలంటే ఎన్నో తిప్పలు పడేవాళ్లమని, నేడు కిష్టాపూర్, రాంపూర్ గ్రామాలకు అవసరమైనప్పుడు సింగూరు నుంచి నీళ్లు వస్తున్నాయన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా కొల్చారం మండల కేంద్రానికి రెసిడెన్షియల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మండల పరిషత్, తహసీల్ కార్యాలయాలు మంజూరు చేయించానన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు సంబంధించిన సమస్యలు తీర్చడానికి కృషి చేశా. అన్న మదన్‌రెడ్డి కూడా ఎమ్మెల్యేగా ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. మహా పండితుడు మల్లినాథసూరి జన్మించిన పుణ్యస్థలంలో సంస్కృత యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, జడ్పీటీసీ మేఘమాల, ఎంపీపీ మంజుల, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేశ్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సర్పంచ్‌లు గోదావరి, కరెంటు ఉమాదేవి, మన్నె శ్రీను, లంబాడి మోతి, నెల్లి కిష్టయ్య, మాధవి శ్రీశైలం, మానస, ఇందిరా ప్రియదర్శిని, శ్రీనివాస్ నాయక్, నాగరాణి, వీరారెడ్డి, బండి సుజాత, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, ఆత్మ డైరెక్టర్ ఆంజనేయులు, ఏఎంసీ వైస్ చైర్మన్ సావిత్రీరెడ్డి, ఎంపీటీసీలు ఉదయ వేమారెడ్డి, అరుణ కృష్ణాగౌడ్, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ నాయకులు మోహియోద్దీన్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ముత్యం ప్రవీణ్‌కుమార్, కాశినాథ్,జంగిటి పోచయ్య, గోవర్ధన్‌రెడ్డి, నెల్లి రాజు, మహ్మద్, సోమ నర్సింహులు, తలారి దుర్గేశ్, రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల యువ త అధ్యక్షుడు సంతోష్‌రావు, రవితేజరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు విఠల్‌రెడ్డి, ఆశన్నగారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.